RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, జూలై 18, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 85 | పేజీలు: 8 | వెల : రూ.1



**పాదయాత్రలకు సిద్ధమవుతున్న నేతలు**

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ముందు ప్రజల్లోకి జగన్, కేటీఆర్

# వర్షాభావంపై కేబినెట్ ఆందోళన.. ధరణిపై విచారణ

**రైతులకు ఆరుతడి పంటల సాగుపై సూచనలు**

**టెండర్ల విధానంలో సంస్కరణలు.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం**



హైదరాబాద్, జూలై 17 (వాయిస్ టుడే):లి డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన 36వ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, ధరణి, ప్రభుత్వ టెండర్ల విధానం, స్థానిక సంస్థలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై కేబినెట్ ఆందోళన వ్యక్తం చేసింది. ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి జిల్లా వారీగా పరిస్థితులను అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఆ నివేదికల ఆధారంగా ముఖ్యమంత్రి సమక్షంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తాగునీటి సరఫరా, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీకి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపించి అవసరమైన సహాయం కోరాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కేబినెట్ సూచించింది. ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలను సమృద్ధిగా నిల్వ ఉంచి రైతులకు సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి నేతృత్వంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో కూడిన బృందం ఉమ్మడి పది జిల్లాల్లో పర్యటించి రైతులకు శాస్త్రీయ సూచనలు అందించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన అక్టోబర్ 2020 నుంచి ఇప్పటి వరకు నమోదైన ఆరోపణలు, అవకతవకలపై ఇప్పటికే నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికల ఆధారంగా పూర్తి స్థాయి విచారణ కోసం స్పెషల్ ఎంక్వైరీ టీం (SET) ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లలో ఇంజినీరింగ్ పనుల టెండర్ల ప్రక్రియను ఏకరీతిలో అమలు చేసేలా కొత్త చట్టం తీసుకురావాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ సంస్థల టెండర్ విధానాలను అధ్యయనం చేసి నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు జీవో నెం.94లో సవరణలు చేయనుంది. స్థానిక సంస్థలకు సంబంధించిన నిర్ణయాల్లో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రస్తుతం ఉన్న ఐదుగురు కో-ఆప్షన్ సభ్యులతో పాటు ఒక ట్రాన్స్‌జెండర్ సభ్యుడిని చేర్చేలా 2019 చట్ట సవరణకు ఆమోదం తెలిపింది. అలాగే గ్రామపంచాయతీల పన్నుల ఆదాయాన్ని ట్రెజరీలో జమ చేసే విధానానికి బదులుగా ఆయా గ్రామాలకు సమీపంలోని బ్యాంకుల్లో జమ చేసుకునేలా 2018 చట్ట సవరణకు కూడా ఆమోదం తెలిపింది. ఇక చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో మిగిలిన ఈపీసీ పనులకు డీపీఆర్ సిద్ధం చేయాలని, ధర్మపురి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 29 పోస్టుల మంజూరుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కరువు పరిస్థితుల దృష్ట్యా నీటి లభ్యతను అంచనా వేసుకుని వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు తగిన పంటలను మాత్రమే సాగు చేయాలని రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ విజ్ఞప్తి చేసింది.



## దేవాదాయ శాఖలో 191 మంది మతపరమైన ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు

**తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది: మంత్రి కొండా సురేఖ**

**రవీంద్రభారతిలో నియామక పత్రాల అందజేత**

హైదరాబాద్, జూలై 17 (వాయిస్ టుడే):లి తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ చరిత్రలో తొలిసారిగా భారీ స్థాయిలో మతపరమైన ఉద్యోగాల నియామకాలను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం, మొత్తం 191 మంది ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు అందజేసింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఎంపికైన అభ్యర్థులకు స్వయంగా నియామక పత్రాలు అందజేశారు. ఈ నియామకాలలో పురోహితులు, వేదపండితులు, పరిచారకులు, వాహన పూజ పురోహితులు, అసిస్టెంట్ కుక్‌లు, డోలు, సన్నాయి, మృదంగం, శృతి, తాళం తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 47 దేవాలయాల్లో వీరిని నియమించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రత్యేక తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దేవాదాయ శాఖలో మతపరమైన ఉద్యోగాల భర్తీ చేపట్టడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలందించడంలో ప్రత్యేక దృష్టి

- మిగతా 2వ పేజీలో



వాయిస్ ఆఫ్ ప్రజలు

శనివారం, జూలై 18, 2026

# ప్రభుత్వ ఉద్యోగులకు 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' ప్రారంభం

## 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యం

## సచివాలయంలో పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి




హైదరాబాద్, జూలై 18 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సమగ్ర ఆరోగ్య భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం లి'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' (చీజుసూ)లిను ప్రారంభించింది. సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పథకాన్ని ప్రారంభించి ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన ఉద్యోగులు వైద్య ఖర్చుల కోసం అప్పులపాలవుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు లి8 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారి కుటుంబ సభ్యులు కలిపి 29.80 లక్షల మందిలి లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లి886 ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోలి పూర్తిస్థాయి నగదు రహిత ఇన్‌పేషెంట్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ లిజ+నూ ప్యాకేజీలలి ప్రకారం లి1,816 రకాల చికిత్సలు, శస్త్రచికిత్సలకులి ఈ పథకం వర్తిస్తుందని వివరించారు. ఉద్యోగుల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల భాగస్వామ్యంతో ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయనున్నట్లు భట్టి వెల్లడించారు.

**రూ.10 వేల కోట్ల పెండింగ్ బిల్లుల చెల్లింపు**

గత ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించిన డిప్యూటీ సీఎం, దాదాపు లిరూ.10 వేల కోట్ల బకాయిలనులి తమ ప్రభుత్వం దశలవారీగా చెల్లిస్తోందన్నారు. ప్రతి నెల సుమారు లిరూ.2 వేల కోట్ల చొప్పున బిల్లులు విడుదల చేస్తున్నామనిలి, ప్రతి 15 రోజులకు ఒకసారి స్వయంగా సమీక్ష నిర్వహిస్తూ బకాయిలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భట్టి పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని లిరూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతోలి రాష్ట్రంలోని లి1.06 కోట్ల కుటుంబాలకులి కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ఉద్యోగులు కూడా అదే నిబద్ధతతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి డా. క్రిస్టినా జడ్ చోంగ్తూ, విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్ హర్ మహేష్ దత్ ఎక్కా, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖలో 191 మంది మతపరమైన ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు

సారించిందన్నారు. దేవాలయ సేవను ఉద్యోగంగా కాకుండా భగవంతునికి సేవ చేసే పవిత్ర బాధ్యతగా భావించాలని కొత్తగా నియామకం పొందిన ఉద్యోగులకు మంత్రి సూచించారు. లి"భక్తసేవే భగవత్సేవ"లి అనే భావనతో విధులు నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అర్చకులు, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ ద్వారా దేవాదాయ శాఖ ఉద్యోగులకు సంక్షేమ ప్రయోజనాలను విస్తరించినట్లు మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు తన హయాంలో జరుగుతున్నందుకు దైవానుగ్రహంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక సందర్భాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాల నిర్వహణకు త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని, పనితీరు ఆధారంగా దేవాలయాల అన్ని విభాగాల ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో త్వరలో అన్ని దేవాలయాల్లో వరుణయాగాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, సిటా డైరెక్టర్ విజయ రాఘవాచార్యులు, ఆర్జేసీ రామకృష్ణారావు, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, అర్చక సంఘాల ప్రతినిధులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడంతో పలువురు అభ్యర్థులు భావోద్వేగానికి గురయ్యారు. మంత్రి కొండా సురేఖకు దేవాదాయ శాఖ ఉద్యోగులు గజమాలతో సత్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు.




# అమరావతిలో ఎకరం 8 కోట్లా

న్యూఢిల్లీ, జూలై 17 : అమరావతి రాజధాని భూముల విలువ సరికొత్త రికార్డు సృష్టించింది. స్టార్ హోటళ్ల కోసం ఎకరానికి రూ.8.20 కోట్ల ధరను సీఆర్డీఏ నిర్ణయించింది. అమరావతిలో ఇప్పటి వరకు ప్రభుత్వ భూముల కేటాయింపుల్లో ఇదే అత్యధిక ధర. అదే సమయంలో ప్రైవేట్ స్కూళ్ల కోసం ఎకరానికి రూ.4.10 కోట్ల ధరతో ఐదు స్టార్ హోటళ్లు, ఐదు ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించింది. అమరావతిలో రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటున్న వేళ సీఆర్డీఏ తీసుకున్న ఈ కీలక నిర్ణయం.. అమరావతి నగరానికి మరో మైలురాయిగా నిలిచిపోనుంది. అయితే, అమరావతిలో ఇప్పటివరకూ కేటాయించిన భూముల్లో ఇదే అత్యధిక రేటు.. స్టార్ హోటళ్లకు 9.19 ఎకరాలు.. ప్రైవేట్ స్కూళ్లకు 15.80 ఎకరాల భూమిని జ=ణూ కేటాయించింది. స్కూల్ నిర్మాణం కోసం 33ఏళ్ల పాటు భూమిని లీజుకు తీసుకోవచ్చు. ఇక.. హోటల్ నిర్మాణానికి కేటాయించిన భూమి.. ఎకరానికి రూ.8.20 కోట్ల ధర నిర్ణయించింది జ=ణూ..రాజధానిలో మూడు త్రీ స్టార్, రెండు ఫోర్ స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనున్నారు. హోటల్ భూములను ఫ్రీహోల్డ్ పద్ధతిలో కేటాయిస్తారు. హోటల్ ఏర్పాటు చేయాలంటే కనీసం రూ.75 కోట్ల పెట్టుబడి తప్పనిసరి. ప్రతి హోటల్‌లో కనీసం 125 గదులు ఉండాలి. ప్రతి గది 5 స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ప్రతి హోటల్ భవనంపై హెలిప్యాడ్ ఏర్పాటు చేయడం తప్పనిసరి. హోటల్ నిర్వహణకు కనీసం 175 మంది సిబ్బంది ఉండాలి. కన్వెన్షన్, బ్యాంకెట్ హాళ్లు ఏర్పాటు చేసి ఏడాదికి కనీసం 2,500 మందికి ఉపాధి కల్పించేలా ప్రణాళిక ఉండాలని సీఆర్డీఏ షరతు విధించింది.హోటళ్లను నిర్మించే సంస్థలు సీఆర్డీఏకు ప్రత్యేక సౌకర్యాలు కూడా కల్పించాలి. ప్రతి ఏడాది 15 రోజుల పాటు గదులను సీఆర్డీఏ వినియోగానికి ఉచితంగా అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ సమావేశాలు, సదస్సుల కోసం బ్యాంకెట్ హాలును కూడా ఏడాదికి 15 రోజుల పాటు ఉచితంగా ఇవ్వాలి. ఏడాది లోపు బ్యాంకు గ్యారంటీ సమర్పించడంతో పాటు, నిర్ణీత గడువులో నిర్మాణాలు పూర్తి చేయాలి. ఒప్పంద నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, బ్యాంకు గ్యారంటీ జప్తు వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని టెండర్లలో స్పష్టం చేసింది.రాజధానిలో నాణ్యమైన విద్యా సంస్థలను ప్రోత్సహించేందుకు ఐదు ప్రైవేట్ స్కూళ్ల ఏర్పాటుకు 15.80 ఎకరాల భూమిని కేటాయించింది. ఎల్‌కేజీ నుంచి ప్లస్-2 వరకు విద్య అందించే పాఠశాలలు ఏర్పాటు చేయాలని టెండర్లలో పేర్కొంది. స్కూళ్లకు ఎకరానికి రూ.4.10 కోట్ల ధర నిర్ణయించి, 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన భూములు కేటాయించనుంది. తుళ్లూరు, నవులూరు, పెనుమాక, కృష్ణాయపాలెం, దొండపాడు ప్రాంతాల్లో ఈ స్కూళ్లు ఏర్పాటు కానున్నాయి.రాజధానికి తరలివస్తున్న ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, న్యాయవ్యవస్థ సిబ్బంది, దేశీయ-విదేశీ పెట్టుబడిదారులు, కన్సల్టెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ హోటళ్లు, విద్యాసంస్థలకు సీఆర్డీఏ ప్రాధాన్యం ఇస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాల రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ఈ టెండర్లు మరో కీలక ముందడుగుగా భావిస్తున్నారు

# 850 కిలోల అనుమానాస్పద కల్తీ నెయ్యి సీజ్

## రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల ప్రత్యేక తనిఖీలు

## 91 నెయ్యి నమూనాలు సేకరణ.. 5 సంస్థలకు నోటీసులు



హైదరాబాద్, జూలై 17 (వాయిస్ టుడే): రాష్ట్రంలో కల్తీ నెయ్యి తయారీ, విక్రయాలపై ఫుడ్ సేఫ్టీ శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. నెయ్యిలో పామాయిల్, వనస్పతి వంటి వృక్షజన్య కొవ్వులు కలుపుతున్నారన్న సమాచారంతో జూలై 14, 15 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల సమన్వయంతో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. తనిఖీల్లో కొన్ని లైసెన్స్ పొందిన సంస్థలు తయారు చేసిన నెయ్యిలో ఇతర కొవ్వులు కలిపినట్లు ప్రాథమికంగా గుర్తించగా, మరికొన్ని సంస్థలు ఎలాంటి లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేకుండానే నెయ్యి తయారీ, విక్రయాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత సంస్థల నుంచి నెయ్యి నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపినట్లు వెల్లడించారు. పరీక్షల ఫలితాల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం--2006 ప్రకారం నెయ్యిలో 99.5 శాతం పాల కొవ్వు ఉండాలని, తేమ శాతం 0.5 శాతానికి మించకూడదని కమిషనర్ వివరించారు. నెయ్యిలో పామాయిల్, వనస్పతి వంటి వృక్షజన్య కొవ్వులు కలపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.

**850 కిలోల నెయ్యి స్వాధీనం**

హైదరాబాద్‌లోని క్యూర్ ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 14 సంస్థలను పరిశీలించారు. మొత్తం 15 నెయ్యి నమూనాలను సేకరించగా, వినియోగానికి పనికిరాదని గుర్తించిన 60 కిలోల నెయ్యిని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. మరో 850 కిలోల అనుమానాస్పద కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. ప్రయోగశాల నివేదికలు వచ్చే వరకు వాటిని భద్రపరుస్తామని, కల్తీ నిర్ధారణైతే సంబంధిత ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 65 సంస్థలను పరిశీలించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు 91 నెయ్యి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఐదు సంస్థలకు నోటీసులు జారీ చేశారు.

**వినియోగదారులకు సూచనలు**

వినియోగదారులు లైసెన్స్ కలిగిన, విశ్వసనీయ సంస్థల నుంచే నెయ్యిని కొనుగోలు చేయాలని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సూచించారు. కొనుగోలు చేసే ముందు *FSSAI లైసెన్స్ నంబర్‌లి, తయారీ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని, కొనుగోలు బిల్లులను భద్రంగా ఉంచుకోవాలని కోరారు. కల్తీ ఆహార పదార్థాలు లేదా లైసెన్స్ లేకుండా విక్రయాలు జరుగుతున్నట్లు అనుమానం ఉంటే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పాదయాత్రలకు సిద్ధమవుతున్న నేతలు

## తెలుగు రాష్ట్రాల్లో

## ఎన్నికల ముందు ప్రజల్లోకి జగన్, కేటీఆర్




హైదరాబాద్, జూలై 17 (వాయిస్ టుడే): రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తెలుగు రాష్ట్రాల్లో మరోసారి రాజకీయ పాదయాత్రల సందడి నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రజలతో నేరుగా మమేకం కావడంతో పాటు పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు పాదయాత్రలను రాజకీయ వ్యూహంగా ఎంచుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు రెండేళ్ల ముందు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఈ యాత్ర లక్ష్యంగా పేర్కొంటున్నారు. జగన్‌కు పాదయాత్ర కొత్తేమీ కాదు. 2017 నవంబర్‌లో ప్రారంభించిన లి'ప్రజా సంకల్ప యాత్ర'ను 2019 జనవరిలో ముగించారు. 341 రోజుల పాటు సాగిన ఆ యాత్రలో ఆయన సుమారు లిలి3,648 కిలోమీటర్లులి నడిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలుసుకున్నారు. అనంతరం జరిగిన 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. 2024 ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత మరోసారి ప్రజల్లోకి వెళ్లాలని జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇక తెలంగాణలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా వచ్చే ఏడాది రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్త స్థాయిలో ఆయన చేపట్టనున్న తొలి పాదయాత్ర ఇదే కానుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పాత్రను మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో పునర్వ్యవస్థీకరించేందుకు ఈ యాత్ర ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ భావిస్తోంది. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడం, రానున్న ఎన్నికలకు సంస్థాగతంగా సిద్ధమవడమే ఈ పాదయాత్రల ప్రధాన లక్ష్యంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్ష నేతలు చేపట్టనున్న ఈ పాదయాత్రలు రానున్న ఎన్నికల రాజకీయాల్లో కీలక ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# భారత్ నుంచి రష్యాకు పెట్రోల్...

న్యూఢిల్లీ, జూలై 17 : ఉక్రెయిన్--రష్యా వార్ మూడేళ్లుగా కొనసాగుతోంది. ఇటీవల ఉక్రెయిన్ డ్రోన్లతో రష్యాపై విరుచుకుపడుతోంది. యుద్ధం కారణంగా రష్యా ఆయిల్‌ను భారత్ కొనుగోలు చేస్తోంది. దీంతో రష్యాకు ఆర్థికంగా అండగా ఉంటుంది. ఈ కారణంతో భారత్‌పై అమెరికా సుంకాలు విధించింది. కానీ, ఇటీవలి ఇరాన్--అమెరికా వార్ కారణంగా రష్యా ఆయిల్ దిగుమతికి భారత్‌కు అనుమతి ఇచ్చింది. కానీ, ఉక్రెయిన్ దీర్ఘకాలిక డ్రోన్ దాడులతో రష్యా ఆయిల్ రిఫైనరీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2025 ఆగస్టు నుంచి మరింత ఉధృతమైన ఈ దాడులు 2026 మధ్య నాటికి రష్యా మొత్తం రిఫైనింగ్ సామర్థ్యంలో సుమారు 40 శాతం వరకు పనిచేయకుండా చేశాయి. ఫలితంగా దేశంలో పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి భారీగా తగ్గి, దేశవ్యాప్తంగా ఇంధన కొరత, రేషనింగ్, ధరల పెరుగుదల ఏర్పడ్డాయి. పలు ప్రాంతాల్లో ఇంధన అమ్మకాలపై నియంత్రణలు విధించారు.ఈ సంక్షోభం నేపథ్యంలో రష్యా ఇండియా నుంచి పెట్రోల్ దిగుమతులు ప్రారంభించింది. జూలై 2026 మొదటి వారంలోనే భారత్ నుంచి సముద్ర మార్గంలో కనీసం 60 వేల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రష్యాకు చేరింది. ఇటీవల రోస్‌నెఫ్ట్, గాజ్‌ప్రామ్ నెఫ్ట్, లుకోయిల్ వంటి ప్రముఖ రష్యన్ కంపెనీలు భారతీయ ఆయిల్ రిఫైనరీలను సంప్రదించి అదనపు సరఫరా కోరాయి. ఇది రెండు దేశాల మధ్య శక్తి వాణిజ్యంలో ఒక విలక్షణమైన మార్పుగా చెప్పవచ్చు. భారత్ రష్యా నుంచి డిస్కౌంట్‌లో క్రూడ్ ఆయిల్ కొని రిఫైన్ చేసి పెట్రోల్ తయారు చేస్తోంది. ఇప్పుడు ఆ పెట్రోల్‌ను తిరిగి రష్యాకు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది భారతీయ ఆయిల్ కంపెనీలకు అదనపు ఆదాయం కలిగించే అవకాశం కల్పిస్తోంది.ఈ పరిణామం ఇండియా--రష్యా సంబంధాలను మరింత బలపరుస్తోంది. భారత్ దీర్ఘకాలంగా రష్యా క్రూడ్‌ను డిస్కౌంట్‌లో కొంటూ దేశ ఇంధన భద్రతను కాపాడుకుంటోంది. ఇప్పుడు రష్యా భారత్ రిఫైనింగ్ సామర్థ్యాన్ని ఆశ్రయిస్తోంది. ఇది రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత లోతుగా చేస్తుంది. భారత్‌కు ఇది వ్యూహాత్మకంగా మంచి అవకాశం. రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. అదనపు ఎగుమతులు లాభాలను పెంచుతాయి.ఈ పరిణామాల నేపథ్యంలో గ్లోబల్ క్రూడ్ ఆయిల్ ధరలు వరుసగా పెరుగుతున్నాయి. రష్యా రిఫైనింగ్ సామర్థ్యం తగ్గడం వల్ల ప్రపంచ మార్కెట్‌లో ఇంధన సరఫరా అనిశ్చితంగా మారింది. ఇది ధరలను పైకి తీసుకెళ్తోంది. భారత్ వంటి దేశాలకు ఇది ద్వంద్వ ప్రభావం చూపుతోంది. ఒకవైపు దిగుమతి ఖర్చు పెరుగుతోంది, మరోవైపు ఎగుమతి అవకాశాలు పెరుగుతున్నాయి.ఈ పరిణామం యుద్ధం వల్ల ఆయిల్ వాణిజ్యంలో ఎలా మార్పులు వస్తాయో చెబుతోంది. రష్యా ఒకప్పుడు ప్రపంచానికి ఇంధనం సరఫరా చేసే దేశం. ఇప్పుడు భారత్ నుంచి సహాయం కోరుతోంది. భారత్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా లాభపడుతోంది. అయితే దీర్ఘకాలికంగా రష్యా తన రిఫైనరీలను మరమ్మతు చేసుకోవడం, ప్రత్యామ్నాయ ఉత్పత్తి మార్గాలు కనుగొనడం అవసరం.

## కరోనా కేసులపై ఆందోళన వద్దు: మంత్రి సత్యకుమార్ యాదవ్

### ఏపీలో మళ్లీ కరోనా కేసులు.. ఆందోళన వద్దన్న ఆరోగ్యమంత్రి



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నమోదైన కరోనా కేసుల పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో జూన్ 26 నుంచి జూలై 16 మధ్య 12 కోవిడ్ కేసులు నమోదు కాగా, నలుగురు మరణించినట్లు అధికారులు వెల్లడించిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఎన్టీఆర్ జిల్లా రాయనపాడులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. ప్రస్తుతం నమోదవుతున్నవి కేవలం అక్కడక్కడా కనిపిస్తున్న చెదురుమదురు కేసులేనని, వైరస్ తీవ్రస్థాయిలో వ్యాప్తి చెందడం లేదని ఆయన వివరించారు. కేరళ (115), కర్ణాటక (64), తమిళనాడు (39) వంటి పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో కేసుల సంఖ్య చాలా తక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు గుర్తించిన వేరియంట్లు ప్రమాదకరమైనవి కావని, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలోనే ఈ ప్రభావం కనిపిస్తోందని అధికారులు తెలిపారన్నారు. నమూనాలను తదుపరి విశ్లేషణ కోసం పుణెలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా ఆసుపత్రుల్లో ఐసోలేషన్ వార్డులను, శానిటైజర్లను అందుబాటులో ఉంచిందని, కడప వంటి ప్రాంతాల్లో రాపిడ్ రెస్పాన్స్ బృందాలను రంగంలోకి దించిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. కేంద్రం నుంచి ప్రత్యేక మార్గదర్శకాలు ఏవీ రాలేదని, వర్షాకాలం దృష్ట్యా ప్రజలు పరిశుభ్రత పాటించడం మంచిదని ఆయన సూచించారు.

# కాళేశ్వరం రీ-డిజైన్ వెనుక అసలు రహస్యం ఏమిటి?

## హరీష్ రావు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: మిద్దెల జితేందర్

### ప్రాణహిత-చేవెళ్లను పక్కనపెట్టి ప్రజాధనంపై లక్ష కోట్ల భారం మోపారని ఆరోపణ




హైదరాబాద్, జూలై 17 (వాయిస్ టుడే న్యూస్):లిలి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రీ-డిజైన్ వెనుక అసలు ఉద్దేశం ఏమిటో మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ ప్రజలకు వివరించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ఇంజినీరింగ్ అద్భుతం కాదని, ప్రజాధనాన్ని ముంచిన అతిపెద్ద కుంభకోణంగా నిలిచిందని ఆయన ఆరోపించారు. హరీష్ రావు చేస్తున్న విమర్శలకు సమాధానంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పలు ప్రశ్నలు సంధించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మడిహట్టి వద్ద రూ.13,500 కోట్ల వ్యయంతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రూపొందించి పనులు ప్రారంభించిందని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని రద్దు చేసి మేడిగడ్డకు మార్చిందని మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే ఉద్దేశంతోనే రీ-డిజైన్ చేశారని ఆరోపించారు. దీంతో ప్రాజెక్టు వ్యయం లక్ష కోట్ల రూపాయలకు పైగా పెరిగిందని, అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ఒక్క టీఎంసీకి రూ.5.75 కోట్ల వరకు విద్యుత్ వ్యయం అవుతోందని, ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు విద్యుత్ భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇంత భారీ ఖర్చుతో నీటిని ఎత్తడం వల్ల రాష్ట్ర ఖజానాపై తీవ్ర ఆర్థిక భారం పడిందని, దీనికి బాధ్యత వహిస్తూ హరీష్ రావు రైతులకు క్షమాపణ చెప్పాలని కోరారు. గత నాలుగేళ్లలో సుమారు 800 టీఎంసీల నీటిని ఎత్తాల్సి ఉండగా కేవలం 150 టీఎంసీల నీటినే ఎత్తారని, అందులోనూ సాంకేతిక లోపాల కారణంగా సుమారు 60 టీఎంసీల నీటిని తిరిగి దిగువకు వదిలేయాల్సి వచ్చిందని ఆరోపించారు. ప్రజల సొమ్ముతో భారీ విద్యుత్ బిల్లులు చెల్లించి ఎత్తిన నీటిని నిల్వ చేయలేకపోవడం కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో ప్రస్తుతం లీకేజీలు, నిర్మాణ లోపాలు ఉన్నాయని, కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) కూడా బ్యారేజీల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిందని మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో బ్యారేజీలకు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు.

హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయకుండా, తుమ్మడిహట్టి ప్రాజెక్టును ఎందుకు మార్చారు? రీ-డిజైన్ వల్ల ప్రజాధనంపై ఎంత భారం పడింది? బ్యారేజీల భద్రతపై ప్రజలకు ఏమి సమాధానం చెబుతారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, తప్పుడు డిజైన్ల కారణంగా వృథా అయిన ప్రజాధనానికి బాధ్యత వహిస్తూ తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం కంటే గతంలో తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ నాయకత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలంగాణ రైతాంగానికి, రాష్ట్ర ప్రజలకు జరిగిన నష్టంపై వాస్తవాలను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఈ ఆరోపణలు చేశారు. ఈ అంశాలపై బీఆర్ఎస్ లేదా మాజీ మంత్రి హరీష్ రావు నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది.



## ఘనంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతా వీరారెడ్డి నరేందర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూలై 17(వాయిస్ టుడే ): జీడిమెట్ల 132వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా ఏం ఎన్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరారెడ్డి నరేందర్ రెడ్డిని పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.

ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలు, పార్టీ నాయకత్వం అందిస్తున్న ప్రోత్సాహమే నాకు మరింత సేవ చేయడానికి స్ఫూర్తినిస్తోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తాను” అని అన్నారు. నా జన్మదినం సందర్భంగా జీసీఎంసీ పారిశుద్ధ కార్మికులకు చీరలు అందచేయడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ మాధవరెడ్డి సిద్ధిరాములు కుంట సుధాకర్ గౌడ్ జ్ఞానేశ్వర్ కేపీ వినయ్ గోవర్ధన్ రెడ్డి తోకల నాగేష్ రెడ్డి ఎల్లా గౌడ్ ఇందిరా రెడ్డి అరుణ రెడ్డి శ్రీదేవి రెడ్డి లావణ్య సీనియర్ నాయకులు కిషోర్ చారి సత్తిరెడ్డి పలువురు బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై వినూత్న ప్రచారం

### సూరారంలో కోల రవీందర్ ముదిరాజ్ అవగాహన ర్యాలీ




కుత్బుల్లాపూర్ జులై 17(వాయిస్ టుడే ): సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ వినూత్న ప్రచారం సర్,పై సర్ కార్యక్రమాన్ని అవగాహన కల్పిస్తూ సూరారం కాలనీలో బస్ స్టాప్ లో, ఫస్ట్ హోం జెండా సెకండ్ హోమ్ జెండా,సూరారం ఎక్స్ రోడ్, ప్రాంతాలలో ప్రజలకు ఎద్యుకేట్ చేస్తూ మీరు తప్పనిసరిగా ఓటును నమోదు చేసుకోవాలని భవిష్యత్తులో ఓటు ఆధార్ లింక్ చేసే అవకాశాలు ఉన్నాయని అప్పుడు మనకు ఇబ్బంది జరగవచ్చు అని వారికి అవగాహన కల్పిస్తూ సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజు ప్రజల వద్దకు నేరుగా వెళ్లి, కొత్తగా ఓటు నమోదు చేసుకో వాల ని మీ సేవ ఆన్లైన్ లో, చేసుకోవాలని మీ ఇంట్లో సెల్ స్మార్ట్ ఫోన్ ఉన్నట్టయితే మీ పిల్లల ద్వారా కూడా ఆన్లైన్లో చేసుకోవచ్చని, సొంతంగా స్కెచ్ పెన్ తో కాటన్ బట్ట పై వ్రాసి బ్యానర్ తో ప్రచారం చేయడం, సొంత మైకుల ద్వారా రికార్డు చేసి అక్కడక్కడ చౌరస్తాలో మైకు ద్వారా వినిపించడం జరుగుతున్నది, ఈ కార్యక్రమంలో 60 గజాల శ్యామ్,గుట్ట అశోక్ ఆర్ లక్ష్మీనారాయణ,జి రమేష్, రాజు,ఆంజనేయులు,దేవి రెడ్డి మొదలగువారు సీనియర్ సిటిజన్ తో పాటు, యువకులు, ఈ యొక్క ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ప్రచారాన్ని చూసి ప్రజలు వారి సెల్ఫోన్లో బంధించడం ఇతరులకు పంపడం గర్వకారణం.

## అన్యాయం జరిగిన కార్మికుడికి “మే” నెల రావాల్సిన వేతనం ఇప్పించిన

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




కుత్బుల్లాపూర్ జులై 17(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలోని ఓ కంపెనీలో సంజయ్ కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ లో నుండి డ్యూటీ మానేయడం జరిగింది.. సంజయ్ కుమార్ కు కంపెనీ యజమాన్యం మే, నెల వేతనం రావాల్సి ఉండక అవి ఇవ్వకపోవడంతో యజమాన్యం అతన్ని పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవారూ, అడిగి అడిగి ఇబ్బంది చెందిన సంజయ్ కుమార్ అనే కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన జీడిమెట్ల ఇండస్ట్రీ లో ఉన్న కంపెనీ యజమాన్యం దగ్గరికి వెళ్లి కార్మికుడు సంజయ్ కుమార్ కి రావాల్సిన వేతనం ఇప్పించడం జరిగింది... కార్మికుడు సంజయ్ కుమార్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో, సంతోష్ గౌడ్ సుదర్శన్, జగన్, మోజెష్, కిరణ్, పాల్గొన్నారు...

# నేడు ఘట్‌కేసర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

### రూ.3.95 కోట్లతో “అందెశ్రీ స్మృతి వనం”కు శంకుస్థాపన

### రాష్ట్ర కవి అందెశ్రీ జయంతి వేడుకల్లో పాల్గొనున్న ముఖ్యమంత్రి

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు




నాగారం, జూలై 17:-(వాయిస్ టుడే): రాష్ట్ర కవి అందెశ్రీ జయంతి సందర్భంగా ఘట్‌కేసర్‌లో శనివారం నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రూ.3.95 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అందెశ్రీ స్మృతి వనం”కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. శుక్రవారం అందెశ్రీ స్మృతి వనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్య వికాసానికి విశేష సేవలందించిన రాష్ట్ర కవి అందెశ్రీ జ్ఞాపకార్థం ఈ స్మృతి వనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. అందెశ్రీ సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేయడంతో పాటు తెలంగాణ ఆత్మగౌరవం, భాషా వైభవం, సాంస్కృతిక సంపదను ప్రతిబింబించే కేంద్రంగా ఈ స్మృతి వనం రూపుదిద్దుకోనుంది. రాష్ట్ర సాహిత్య, సాంస్కృతిక రంగాలకు సంబంధించిన చారిత్రక విశేషాలను భద్రపరిచే వేదికగా కూడా ఇది నిలవనుందని అధికారులు తెలిపారు. రాష్ట్ర కవి అందెశ్రీ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, కవులు, సాహితీవేత్తలు, కళాకారులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, డీసీసీ సెక్రెటరీ ముత్యాల్ యాదవ్, ఘట్కేసర్, ఎదులాబాద్, పోచారం బోడుప్పల్, డివిజన్ల అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, సామల అమర్, కర్రె రాజేష్, పోగుల దిలీప్ రెడ్డి, గడ్డన్నారం ఫ్రూట్స్ మార్కెట్ డైరెక్టర్ మచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభం

శ్రీకాళహస్తి,(వాయిస్ టుడే) జూలై 17: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపతి దేవి సమేత ధర్మరాజ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణ మహోత్సవంతో శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి,అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, దేవస్థానం ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులు, డీఈఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దేవస్థానం బోర్డు సభ్యులు గురప్ప శెట్టి, గోపీనాథ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్,ప్రత్యేక ఆహ్వానితులు శైలజ ,దేవస్థానం అధికారులు, టిడిపి నాయకులు ,అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కీసర వద్ద ఔటర్ పై రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

నాగారం, జూలై 17:-(వాయిస్ టుడే): కీసర ఔటర్ రింగ్ రోడ్డు పై జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు కీసర పోలీసులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో మెదక్ నుండి గొర్రెల లోడ్ తో చెంగిచెర్ల మండి కి వెళ్తున్న గొర్రెల లోడ్ గల బొలెరో వాహనం ఉదయం నిద్ర రావడంతో కీసర రింగు రోడ్డు పై వాహనం ఆపి నిద్రిస్తున్నారు. అలా నిద్రిస్తున్న వాహనాన్ని మరో గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వాహనాన్ని రోడ్డు ప్రక్కన అపి నిద్రిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఈ ప్రమాదంలో స్పాట్ డెడ్ కాగా వాహనం లోని నిద్రిస్తున్న వ్యక్తి కి స్వల్ప గాయాలు అయ్యాయి అని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర పోలీసులు తెలిపారు.




## సర్‌పై రాజకీయ పార్టీలతో మేడ్చల్ కలెక్టర్ సమావేశం

నాగారం, జూలై 17:-(వాయిస్ టుడే): సర్ కార్యక్రమం పై మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మరియు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మేడ్చల్ జిల్లాలోని ఐడిఓసి కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11:00 గంటలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించబడింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి కింది రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. డాక్టర్ ఎస్. మల్లారెడ్డి బీజేపీ, బి. శ్రీనివాస్ బీజేపీ, మంద సంజీవ రెడ్డి బీఆర్ఎస్, వంగ వెంకట రెడ్డి బీఆర్ఎస్, బి. జైపాల్ రెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఎం. విజయ్ బీఎస్పీ, కె. జంగా రెడ్డి టీడీపీ ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ యొక్క లక్ష్యాలు మరియు పురోగతిని ప్రతినిధులకు వివరించడం జరిగింది, అలాగే వారి అభిప్రాయాలు మరియు సూచనలు నమోదు చేయబడ్డాయి.



## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

### స్పష్టం చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

కుత్బుల్లాపూర్, జులై 17( వాయిస్ టుడే ) మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే - ఐజేయు) రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీది బాలరాజు, దొంతుల వెంకట్రాం రెడ్డిలతో పాటు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ప్రతినిధులు శుక్రవారం జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో జర్నలిస్టులుగా పని చేస్తున్న సీనియర్ రిపోర్టర్లందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు జిల్లా టియుడబ్ల్యూజే ప్రతినిధులు మాట్లాడుతూ నిబంధనలు పేరుతో కొంతమందికి ఇబ్బంది కలిగించకుండా అందరికీ కార్డులు అందించే విధంగా చూడాలని కోరారు. అక్రిడేషన్ కార్డుల జారీలో జాప్యం చేయకుండా, అందరికీ అందజేయాలని, దీనికి అక్రిడిటేషన్ కమిటీ సహకారం అందజేస్తుందని తెలిపారు. కమిటీ ప్రతినిధుల వినతి మేరకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే జర్నలిస్టులందరికీ న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మల్కయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు రామారావు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రవి కిరణ్ రెడ్డి, డబ్ల్యూడబ్ల్యూజే ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబా నగర్‌లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూలై 17(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 292 డివిజన్ సాయిబాబా నగర్‌లో డివిజన్ అధ్యక్షులు ఆకుల హరి కిరణ్ పటేల్ నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు కేవలం రాజకీయ కార్యకలాపాలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ కార్యకర్తలకు మార్గదర్శక కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నాచారం కార్తికేయ నగర్‌లో అసంపూర్తి రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించిన బీజేపీ నాయకులు

నాచారం (వాయిస్ టుడే ): నాచారం డివిజన్‌లోని కార్తికేయ నగర్‌లో గత రెండు నెలలుగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు మరియు డ్రైనేజీ పనుల కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు శుక్రవారం కార్తికేయ నగర్ వీధిని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన వెంటనే +ఎవీజ నాచారం డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ కి ఫోన్ చేసి పనుల ఆలస్యంపై ప్రశ్నించారు. ఆయన వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజల సమక్షంలో 7 రోజులలోపు రోడ్డు మరియు డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా పనులను మధ్యలోనే వదిలేయడం సరైంది కాదని, వెంటనే పనులను పూర్తి చేసి కార్తికేయ నగర్ ప్రజలకు ఉపశమనం కల్పించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ూ×= ఫారమ్‌ల పంపిణీలో పాల్గొన్న నాయకులుఅనంతరం మల్లెల నర్సింగ్ రావు నాచారం డివిజన్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించి ూ×= ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి. చంద్రమౌళి, ప్రకాశ్, అభిషేక్ గౌడ్, దయా గౌడ్, రమేష్ గౌడ్, నవీన్ రెడ్డి, ఆనంద్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పని చేస్తున్న పవర్ బోర్ల మీటర్ల తొలగింపుపై ఆగ్రహం

### తక్షణమే విద్యుత్ కనెక్షన్లు పునరుద్ధరించాలని డిమాండ్



నాచారం (వాయిస్ టుడే ): పని చేస్తున్న పవర్ బోర్‌వెల్‌ల విద్యుత్ మీటర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా తొలగించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షా విద్యుత్, జలమండలి అధికారుల తీరును తప్పుబట్టారు. ఆర్యనగర్‌లో పనిచేస్తున్న పవర్ బోర్‌వెల్‌కు సంబంధించిన విద్యుత్ మీటర్‌ను అధికారులు డిస్‌కనెక్ట్ చేసి తొలగించడంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని స్థానికులు తెలిపారు. ఇదే విధంగా ఇందిరానగర్ డి కాలనీ, నార్త్ లాలాగూడ ప్రాంతాల్లోనూ పలు పవర్ బోర్‌వెల్‌ల మీటర్లను తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోయిందని వాపోయారు. ఈ విషయమై స్థానికులు విద్యుత్ అధికారులను ప్రశ్నించగా, జలమండలి నుంచి పవర్ బోర్‌వెల్‌లు పనిచేయడం లేదని (కొలాప్స్ అయ్యాయని) నివేదిక రావడంతోనే మీటర్లను తొలగించినట్లు అధికారులు వివరించినట్లు తెలిపారు. అయితే పనిచేయని బోర్‌వెల్‌లను మాత్రమే తొలగించాలని సూచించినట్లు జలమండలి అధికారులు పేర్కొన్నారని చెప్పారు. పని చేస్తున్న పవర్ బోర్‌వెల్‌లను కొలాప్స్ అయినట్లుగా ఎలా నివేదిస్తారని స్థానికులు ప్రశ్నించారు. పనిచేస్తున్న బోర్‌వెల్‌లకు వెంటనే విద్యుత్ మీటర్లు తిరిగి అమర్చి నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.



**ఉప్పల్ కాలభైరవి ఆలయ సమీపంలో జరుగుతున్న వారాహిని అమ్మవారు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకుడు బోరంపేట మురళి, "వాయిస్ టుడే రిపోర్టర్" మండవ శ్రీశైలం.. సత్యలక్ష్మి దంపతుల దృశ్యం.**

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

# ప్రజల ఎముకలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే లక్ష్యంతోనే ఈ ఉచిత క్యాంపు

**మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం మరియు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో**

**సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ మరియు కంటి శ వైద్య శిబిరానికి విశేష స్పందన**



హైదరాబాద్: జూలై 27;(వాయిస్ టూ డే): మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహశీ మరియు కిమ్స్ సన్ షైన్ డాక్టర్ల డాక్టర్ శ్రీధర్ కస్తూరి, చందర్ తేజావత్, సుధాకర్ జాదవ్ సహకారంతో ఉచిత ఆర్థోపెడిక్ మరియు కంటి శిభిరం కాచిగూడలోని మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహంలో ఉచిత క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ.. ప్రజల ఎముకలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే లక్ష్యంతోనే ఈ ఉచిత క్యాంపు ఏర్పాటు చేసినట్లు ప్రజలు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వాహకులు దడువై రాధాకృష్ణ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసే లక్ష్యంతో ఈ శిబిరాలను ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో, విద్యా, సామాజిక సంక్షేమంతో పాటు వైద్యపరమైన లక్ష్యాల కోసం ట్రస్ట్ డీడ్ లో ఉన్న లక్షాలకు అనుగుణంగా ఈ శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మరియు ఈవో రాజన్న సూచన తో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ట్రస్ట్ నిర్వహించే సేవలకు, వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు, తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ శిబిరంలో వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్, ఏనుగుల మాణిక్ ప్రభు,దడువై రాధాకృష్ణ మరియు ఆకుల పాండురంగారావు, నవ రాజు, ఏనుగుల సాయి, ఉదయ్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో చురుగ్గా మల్కా ప్రకాష్.. 662 దరఖాస్తులు పూర్తి



నాచారం (వాయిస్ టుడే ):ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్ విస్తృతంగా కృషి చేస్తున్నారు. కార్యక్రమం ప్రారంభమైన తొలి రోజు నుంచే సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు పార్టీ శ్రేణులకు ఎప్పటికప్పుడు పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు ఆయన స్వయంగా 662 దరఖాస్తులను నింపించి, ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా కలిసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కాలనీలో ప్రజలను సంప్రదిస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకునేలా నిరంతరం కృషి చేస్తున్నారు. నిశ్శబ్దంగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్న మల్కా ప్రకాష్ సేవలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. "పదవి వల్ల గుర్తింపు కాదు.. ప్రజల కోసం, పార్టీ కోసం నిరంతరం చేసే సేవే నిజమైన గుర్తింపును తీసుకొస్తుంది" అనే మాటకు ఆయన చేస్తున్న సేవలు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తున్నాయని పార్టీ నాయకులు పేర్కొన్నారు.



## బోరబండ నూతన ఇన్‌స్పెక్టర్‌కు ఘన సత్కారం

జూబ్లీహిల్స్ 17 జులై (వాయిస్ టుడే ): బోరబండ పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా బి. రవి కుమార్.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బోరబండ డివిజన్ అధ్యక్షులు ఎ. ఆనంద్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొని నూతన ఇన్‌స్పెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు.



## ఎస్‌పీఆర్ హిల్స్‌లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లో ప్రజలకు అవగాహన

జూబ్లీహిల్స్17 జులై (వాయిస్ టుడే) రహేమత్ నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లో సూపర్‌వైజర్ స్పందన ప్రజలతో కలిసి ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాన్ని ఎలా నింపాలి, ఆన్‌లైన్‌లో ఎలా దరఖాస్తు చేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటర్లందరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, అవసరమైన పత్రాలతో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని, ప్రతి అర్హ ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని కోరారు.పాల్గున్న బి ఎల్ వో మొగలమ్మా.. లీల.. సమీరోద్దీన్.. అలీ.. పల్లె సాయిలు.. నందు నాయక్.. యాదయ్య.. తిమ్మాపురం రాజు.. భాస్కర్..ఇతరులు పాల్గున్నారు.



## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పంపిణీ**

పటాన్ చెరు (వాయిస్ టుడే): ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ కి చెందిన కూరపాటి రేణుక గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## గౌతమ్ నగర్ కాలనీలో SIR ఓటర్ అవగాహన సదస్సులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు పట్టణంలో గౌతమ్ నగర్ కాలనీ కి సంబంధించిన పోలింగ్ బూత్ దీూా దీూా కలసి ూ×= ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని హనుమాన్ టెంపుల్ దగ్గర కారు రాజు, జయశ్రీ, చంద్రకళ,సరళ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఓటర్ సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ విచ్చేసి ఓటర్లతో సమావేశాన్ని నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను తనిఖీ చేసుకోవాలని తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు కొత్తగా ఓటు హక్కుకు అర్హత సాధించిన యువత వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడానికి అని ఒక మంచి ప్రభుత్వం తీసుకురావడానికి ఒక ఆస్కారం ఉంటుంది కాబట్టి మనమందరం ఓటు హక్కును కలిగి ఉండాలని ూ×= ఓటరు రూపేనా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో లావణ్య, సుధారాణి, అనసూయ, తిరుపతిరెడ్డి,గంగారం, రామ్మోహన్, విజయ్, అనంతయ్య,పాండేసాబ్, పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడూ ఓటరు నమోదు చేసుకోవాలి

### SIR ప్రక్రియను పరిశీలించిన ఆదిత్యరెడ్డి



పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను, బిఎల్ఓ (BLO)ల పనితీరును తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌తో పాటు, జేపీ కాలనీ, శ్రీరాంనగర్ కాలనీ సహా పలు కాలనీలలో ఆయన నేరుగా పర్యటించి, ఓటర్ల నమోదు మరియు ఫారాల సేకరణ తీరును సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా, ఎక్కడా లోపాలు లేకుండా అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని బిఎల్ఓలకు స్పష్టమైన సూచనలు చేశారు. సమాజంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను త్వరితగతిన తిరిగి స్వీకరించి, డిజిటలైజేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు వేగవంతం చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజశేఖర్, దేవన్న, రాజన్న, పాషా భాయ్, ఫయాజ్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.







# ఆకాశంలో సూర్యకిరణాలు, అల్ఫోర్స్‌లో స్ఫూర్తికిరణాలు

## నీట్ 2026 ఫలితాలలో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

### కళాశాల అధ్యాపకుల కృషి, విద్యార్థుల పట్టుదలతో అద్భుత ఫలితాలు

### చైర్మన్ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, జూలై 17(వాయిస్ టుడే): పట్టుదలతో ప్రయత్నం విజయాన్ని చేకూరుస్తుందని అల్ఫోర్స్ విద్యార్థులు నిరూపించారు.నీట్ 2026 ఫలితాలలో జాతీయస్థాయిలో అత్యద్భుత మార్కులు సాధించి ప్రతిభను చాటారు.డి.రిత్విక్ 647 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలువగా,సిద్దాంత్ చతుర్వేది 564, సయ్యద్ మలాజుద్దీన్ 557,వసుల శ్రుత్విక 551,గులామ్ మహమ్మద్ హుస్సేన్ 548,బత్తుల అభిజ్ఞ 541, లింగంపల్లి అనంత్ సాయి 540, నార్ల శ్రీహిత 538,శ్రేయాంశ్ ద్వివేది 537,కొండ్ల అక్షిత 522,బొమ్మవరపు రుత్విక్ 515,జక్కుల శ్రీవైత్రి 512, టి.హర్షిత 509,సిద్దం సాత్విక 508, ఎ. సత్య బ్రాహ్మిణి 507,బి.అక్షర 505, నిద 502,గుంజేటి రిషిత 501, జహ్రా మాజీద్ 501 మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని పెంచారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ అభినందించారు.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నీట్ కోచింగ్ డాక్టర్స్-30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ అందించడంతో అల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతుంది.19 మంది విద్యార్థులు 500 మరియు ఆపై మార్కులు సాధించడము విశేషం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ మరియు విద్యార్థుల అకుంటిత దీక్ష వల్ల ఇంతటి ఘన విజయం సాధించారు అన్నారు.నీట్ అయిన ఐఐటి అయిన విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న ఏకైక సంస్థ అల్ఫోర్స్ అన్నారు.రాబోయే రోజుల్లో అత్యధిక విద్యార్థులను మెడికల్,ఐఐటి మరియు ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భముగా తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.




## ర్యాగింగ్ చేయడం చట్టపరమైన నేరం

### విద్యార్థుల్లో అవగాహన కల్పించిన: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 17(వాయిస్ టుడే): ర్యాగింగ్ వల్ల విద్యార్థుల మానసిక,శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ర్యాగింగ్ చేయడం చట్టపరంగా శిక్షార్హమైన నేరమని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ టి. పర్షరాములు తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ ఒ పీజీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ఐఖూూ) ఆధ్వర్యంలో, సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి శ్రీ పి. లక్ష్మణా చారి సమన్వయంతో "ర్యాగింగ్ అనే సామాజిక దుష్ప్రవర్తనను పూర్తిగా నిర్మూలించాలి" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా పర్షరాములు మాట్లాడుతూ, కొత్తగా చేరిన విద్యార్థులు భయపడ కుండా విద్యను అభ్యసించే వాతావరణాన్ని కల్పించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు పరస్పరం గౌరవం, స్నేహభావం తో మెలగాలని సూచించారు.అనంతరం మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు, న్యాయ వాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, కుంట శ్రీనివాస్, బూర మధుసూదన్, పారా లీగల్ వాలంటీర్ సింధుజ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మిట్టపల్లి శ్రీకాంత్‌పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 17 (వాయిస్ టుడే): గత కొంతకాలం గా ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపుల ద్వారా తనపై తప్పుడు ప్రచారాలు చేస్తూ, AI టెక్నాలజీతో రూపొందించిన ఫోటోలు, వీడియోలను వైరల్ చేస్తూ సైబర్ బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆరోపిస్తూ మిట్టపల్లి శ్రీకాంత్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి జిల్లా ఎస్పీ మహేష్ గీతేకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా జిందం కళ మాట్లాడుతూ, మున్సిపల్ పాలక వర్గం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా సోషల్ మీడియా వేదికల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. మహిళా ప్రజా ప్రతినిధిగా తన గౌరవం, వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా పోస్టులు, AI ఆధారిత చిత్రాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే తన భర్త జిందం చక్రపాణిని మున్సిపల్ పరిపాలనకు సంబంధం ఉన్న వ్యక్తిగా చూపిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ తరహా సైబర్ వేధింపులు, పరువు నష్టం కలిగించే చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి కూడా తనకు సంబంధం లేని విషయాల్లో తన పేరును లాగుతూ సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ మిట్టపల్లి శ్రీకాంత్ పై ప్రత్యేకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో కవ్వంపల్లి కీలక సమావేశం హాజరైన ఎంపీ మల్లు రవి



మానకొండుర్, జూలై 17(వాయిస్ టుడే): హైదరాబాద్‌లోని దిల్ ఖుషా గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ సామాజికవర్గ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలతో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కీలక సమావేశం నిర్వహించారు.తాజాగా మాదిగ ఎమ్మెల్యేల బృందం ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ నేతలను కలిసిన నేపథ్యంలో,రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో మాదిగ సామాజికవర్గానికి తప్పనిసరిగా అవకాశం కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది.రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు,ప్రభుత్వ పథకాల అమలు, నియోజకవర్గ సమస్యలు,పార్టీ బలోపేతం వంటి తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.ముఖ్యంగా ఎస్సీ సామాజికవర్గాలకు చెందిన వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూరాష్ట్రంలో ఎస్సీ సంక్షేమం,సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని అన్నారు.ఎస్సీ సామాజికవర్గ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.పార్టీ బలోపేతంతో పాటు ఎస్సీ వర్గాల సాధికారత కోసం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి,ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మేడిపల్లి సత్యం,వేముల వీరేశం,కాలె యాదయ్య,నాగరాజు,శ్రీగణేష్, ఆర్.సంపత్ కుమార్,సామ్యూల్ పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ శివాలయం వీధిలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



కరీంనగర్,జూలై 17(వాయిస్ టుడే): స్థానిక 26వ డివిజన్, ఆదర్శనగర్ శివాలయం వీధిలో గత కొన్ని రోజులుగా కరెంటు ఓవర్‌లోడ్ కారణంగా నూ-33 ట్రాన్స్‌ఫార్మర్ తరచూ ట్రిప్ అవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను గుర్తించిన స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి,పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి ఎక్కువ కెపాసిటీ కలిగిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానిక మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ మరియు ఆదర్శనగర్ శివాలయం వీధి పెద్దలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ సకాలంలో స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ నగర్ అభివృద్ధి కమిటీ సత్యనారాయణ కాసర్ల ప్రభాకర్,శివాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య జయలక్ష్మి , కార్యదర్శులు గందె లక్ష్మీనారాయణ,ఓ. మల్లయ్య, ఇట్టినేని శ్రీనివాస్,రమేష్, గోపి, సుజాత స్వాతి శ్రీలత నర్సయ్య నరసయ్య స్థానిక సానిటారి ఇన్స్పెక్టర్ వైద్యుల శ్రీధర్,లైన్మెన్ మహేష్ పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం కేజీబీవీలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




ముదిగొండ మండలం జూలై 17 (వాయిస్ టుడే) : ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి (ఐజూ) ఉత్తర్వుల ప్రకారం, ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV) నందు ఇంగ్లీష్ మీడియంలో వివిధ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు అర్హులైన బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ (నూ) బండారు ఇందిరా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఈ విద్యాలయంలో 6వ తరగతిలో 05 సీట్లు, 7వ తరగతిలో 05 సీట్లు, మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (MPC) నందు 05 సీట్లు ఖాళీగా అందుబాటులో ఉన్నాయని, అర్హత గల విద్యార్థినులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మా విద్యాలయంలో చేరిన విద్యార్థినులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వసతి గృహ సదుపాయం, మెనూ ప్రకారం ప్రతిరోజు రుచికరమైన పౌష్టికాహారం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు మరియు యూనిఫార్ములు ప్రభుత్వం తరఫున కల్పించబడ్డాయని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది పర్యవేక్షణలో అత్యుత్తమ భద్రతతో పాటు విద్యార్థినులలో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా 'హుశీబ్ండ గైడ్స్' యూనిట్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు వెంటనే పాఠశాల పనిదినములలో అవసరమైన ధృవీకరణ పత్రాలతో న్యూ లక్ష్మీపురం కేజీబీవీ విద్యాలయాన్ని నేరుగా సందర్శించి దరఖాస్తులు సమర్పించవలసిందిగా స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 7981924151 నందు సంప్రదించగలరని కోరారు.



## ప్రతి ఓటరికి తోడుగా... ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి...

### మాద్రి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో MDR ఫౌండేషన్ సేవలు

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్‌చెరు GHMC డివిజన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీలో MDR ఫౌండేషన్ ప్రత్యేక SIR సహాయ కేంద్రాన్ని నిర్వహించి స్థానిక ప్రజలకు అవసరమైన సేవలను అందించింది. SIR నమోదు ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, నమోదు ఫారాలు, అవసరమైన పత్రాల వివరాలు, సందేహాల నివృత్తి వంటి సేవలను MDR ఫౌండేషన్ వాలంటీర్లు అందుబాటులో ఉంచారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని, ఓటు హక్కును పరిరక్షించుకోవాలని MDR ఫౌండేషన్ విజ్ఞప్తి చేస్తోంది.



## పటాన్చెరులో నూతన ఇంటీరియర్ కార్యాలయ ప్రారంభోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ సిటిజన్స్ కాలనీలో ఏర్పాటుచేసిన నూతన లిఅంబిక ఇంటీరియర్స్ ఇన్ఫ్రాలి కార్యాలయ ప్రారంభోత్సవంలో పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ ఇంటీరియర్స్ కార్యాలయ నిర్వాహకులకు అంబికా ఇంటీరియర్స్ బిజినెస్ దినదిన అభివృద్ధి చెందుతూ, వర్ధిల్లాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.



## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఆయన, గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్‌ను పంచాయతీ కార్యాలయంలోని సర్పంచ్ కుర్చీలో స్వయంగా కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశంసలు



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశంసలు కురిపించారు.జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ అసాధారణ ప్రతిభను యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండలో చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అబ్బురపడ్డారు. చేతులు లేకపోయినా, కాళ్ల వేళ్ల సహాయంతో మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా ఆపరేట్ చేయడంతో పాటు, అదే కాళ్ల వేళ్లతో తెల్ల కాగితంపై "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ధన్యవాదాలు" అని రాయడం అక్కడ ఉన్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.స్వామి నాయక్ ప్రతిభను అభినందించిన బీర్ల ఐలయ్య, జనగామ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆయనకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్వామి నాయక్‌ను శాలువాతో సన్మానించి, ఆయన ఆత్మవిశ్వాసం, పట్టుదలను బీర్ల ఐలయ్య ప్రశంసించారు.

వాయిస్
హైదరాబాద్
శనివారం 18 జూలై 2026

# గణేష్ నవరాత్రి ఉత్సవాలపై బీఆర్ఎస్ చౌకబారు రాజకీయాలు

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



కరీంనగర్, జూలై 17(వాయిస్ టుడే): నగరంలో అత్యంత వైభవంగా, శాంతియుతంగా జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో బీఆర్ఎస్ పార్టీ మరియు స్థానిక ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టిస్తూ,రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు గారు మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు అనేది కరీంనగర్ లో ఒక సుదీర్ఘమైన, భక్తిపూర్వకమైన సాంప్రదాయం.ఈ క్రమంలో మిత్ర యూత్ పాత్ర ఎంతో కీలకమైనది.నగరంలోని గణేష్ మండపం వద్ద మిత్ర యూత్ ఆధ్వర్యంలో అఖిల్ గౌడ్ మరియు వారి మిత్ర బృందం గత 30 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలను నిరాటంకంగా, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.కేవలం చిన్నతనంలో ప్రారంభమైన ఈ ఉత్సవాల సంప్రదాయాన్ని వారు ఒక వారసత్వంగా స్వీకరించి,నేటికీ కొనసాగిస్తూ వస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ,నగరంలోనే ప్రత్యేకంగా మట్టి వినాయకుడిని తయారు చేయించి ప్రతిష్టించడం వీరి గొప్పతనం.నవరాత్రుల పాటు ప్రజలందరి చేత విశేష పూజలు అందుకొని,నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఎంతో శోభాయమానంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.పవిత్రమైన పండుగ వాతావరణంలో సైతం బీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేయాలని చూడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని సునీల్ రావు విమర్శించారు.ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే హోదాలో ఉన్న వ్యక్తి,స్వయంగా రంగంలోకి దిగి పోటీగా విగ్రహాలు పెట్టించే ప్రయత్నం చేయడం అత్యంత శోచనీయం.1999వ సంవత్సరం నుండి మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఇక్కడ గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పడానికి స్పష్టమైన ఫోటో ఆధారాలు సాక్ష్యంగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.గతంలో స్వయంగా సదరు ఎమ్మెల్యే రెండు మూడు సంవత్సరాల పాటు ఇక్కడి మండపానికి వచ్చి పూజలు చేసినప్పటికీ,ఇప్పుడు కేవలం రాజకీయాల కోసం మాట మారుస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పరాజయం పాలుకావడం,అలాగే యువత అంతా ఏకతాటిపై నిలిచి అఖిల్ గౌడ్ కు మరియు బీజేపీకి మద్దతు తెలపడాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక,ఈ విధమైన కుతంత్రాలకు తెరలేపారు. ఉత్సవాల పేరుతో నగరంలో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను అడ్డుకోవాలని పోలీసులక విజ్ఞప్తి చేశారు.30 ఏళ్లుగా ఉన్న ప్రధాన మండపానికి కేవలం 10 నుంచి 15 అడుగుల దూరంలోనే మరో కొత్త మండపాన్ని ఏర్పాటు చేయడానికి బీఆర్ఎస్ ప్రయత్నించడం ముమ్మాటికీ కవ్వింపు చర్యే.ఇలా అత్యంత సమీపంలో మండపాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రతిరోజూ జరిగే అన్నదాన కార్యక్రమాలకు, భక్తుల రద్దీకి మరియు వాహనాల పార్కింగ్ కు తీవ్రమైన అంతరాయం ఏర్పడుతుంది.పోలీసు యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని,ఎవరైనా కొత్తగా మండపం ఏర్పాటు చేసుకోవాలనుకుంటే తగినంత దూరం పాటించేలా లేదా వేరే స్థలాన్ని చూసుకునేలా చర్యలు తీసుకోవాలి.నగరంలోని యువతకు మరియు భక్తులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని సునీల్ రావు భరోసా ఇచ్చారు. బండి సంజయ్ కుమార్ సమర్థవంతమైన నాయకత్వంలో కరీంనగర్ నగరంలో భారతీయ జనతా పార్టీ ఒక బలమైన, తిరుగులేని శక్తిగా ఎదిగింది.గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా,ఘనంగా నిర్వహించుకోవాలనుకునే ప్రతి ఒక్కరికీ బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది.కరీంనగర్ నగరపాలక సంస్థ పక్షాన పాలకవర్గం,మేయర్ మరియు కార్పొరేటర్లు అందరూ కూడా గణేష్ మండపాలకు అవసరమైన కరెంటు,నీరు, పారిశుద్ధ్యం లాంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నారు. రాజకీయ నాయకులు ఇప్పటికైనా యువతలో చీలికలు తెచ్చే ప్రయత్నాలు మానుకోవాలని, పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్పోరేటర్లు కే ఏపీపీ చంద్ర, పొన్నం లక్ష్మి-మొండయ్య గౌడ్, బండ రమణారెడ్డి,తోట అనిల్ కుమార్ నాయకులు బండారి గాయత్రి,గడప నాగరాజు, శివకుమార్,మిత్రా యూత్ అధ్యక్షులు కోడూరి అఖిల్ గౌడ్ వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్**

**అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల జిల్లా కోర్ట్ క్షేత్ర పర్యటన**



కరీంనగర్,జూలై 17(వాయిస్ టుడే):విద్యార్థులకు క్షేత్ర పర్యటన ద్వారా విషయాల పట్ల విస్తృతమైన అవగాహన వస్తుందని మరియు పట్టు సాధించవచ్చని పాఠశాల నిర్వాహకులు 8 డ 9 విద్యార్థులు అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టుకు బయలుదేరిన ముందు వారితో ముఖాముఖి ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో కోర్టులు ప్రజలకు న్యాయం అందజేయడానికి ఉంటాయని మరియు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తుందని ప్రధానంగా సామాజిక న్యాయం పై దృష్టి పెరుగుతుందని వారు చెప్పారు.విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు ప్రధానంగా వివిధ సామాజిక అంశాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పిస్తుందని మరియు దానికి సంబంధించినటువంటి పలు విధివిధానాలను తెలియపరుస్తుందని వారు చెప్పారు.క్షేత్ర పర్యటనల ద్వారా విషయాలు చాలా సులభంగా అర్థమవుతాయని మరియు విద్యార్థులను చాలా లాభాలు చేకూరుతాయని చెప్పారు. ప్రధానంగా విషయాల పట్ల అనుభవం వస్తుందని అభిప్రాయపడ్డారు.ప్రపంచ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులను జిల్లా కోర్టుకు పంపడం జరిగిందని మరియు కోర్టులోని న్యాయవాదులను అందరిని పలకరించి ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వారు చెప్పారు.ప్రధానంగా ప్రతి ఒక్కరు న్యాయానికై పోరాడాలని మరియు అన్యాయాన్ని శిక్షించబడాలని వారు అభిప్రాయపడ్డారు.ప్రపంచ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్,ఉపాధ్యక్షులు మంద శివకుమార్,బార్ అసోసియేషన్ సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చున్నంబట్టి తాండ సర్పంచ్ కె. గోవింద్ రాథోడ్‌ను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి



ఝురాసంగం, జూలై 17 (వాయిస్ టుడే) : జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగడంపల్లి మండలం చున్నంబట్టి తాండ సర్పంచ్ కె. గోవింద్ రాథోడ్ మాతృమూర్తి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి శుక్రవారం గోవింద్ రాథోడ్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు..ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ధనసిరి మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండా రెడ్డి, సీడీసీ డైరెక్టర్ చందర్, గౌసాబాద్ తాండ సర్పంచ్ నారాయణ్ చౌహాన్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లచ్చిరాం, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ం

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి



శాయంపేట(వాయిస్ టుడే): తక్కువ నీటి లభ్యత మరియు ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితుల దృశ్యా రైతులు నష్టపోకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై మైలారం గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర మాట్లాడుతూ వరికి బదులు ఆయిల్‌ఫామ్, పప్పు ధాన్యాలు, తృణధాన్యాలు, కూరగాయలు వంటి ఆరుతడి పంటల వైపు రైతులు మళ్లాలని అదే విధంగా వాటికి అనుగుణంగా సబ్సిడీలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఇస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రియదర్శిని, ఏఈవో అన్వేష్, సర్పంచ్ దివ్య, ఉప సర్పంచ్ కుమారస్వామి మరియు రైతులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలపై ఆంక్షలు పోలీసుల తీరుపై గంగుల ఆగ్రహం

**దేవుని విగ్రహాలను కాపాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది**

**మాజీ మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్,జూలై 17(వాయిస్ టుడే): నగరంలో గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై పోలీసుల ఆంక్షలు, శాంతిభద్రతల వైఫల్యంపై కరీంనగర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి గంగుల కమలాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.స్థానిక సప్తగిరి కాలనీలో వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసులు అనుమతులు నిరాకరించడంతో కాలనీవాసుల అభ్యర్థన మేరకు శుక్రవారం ఆయన అక్కడ క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసులకు గతంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉండేదని, కానీ నేడు కరీంనగర్ పోలీసుల వైఫల్యంతో శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని ఆరోపించారు.38 ఏళ్లుగా ఈ ప్రాంతంలో ప్రజలు గణపతి,దుర్గా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు.అలాంటిది ఇప్పుడు మండపాలు పెట్టవద్దని చెప్పడం ఎంతవరకు సమంజసం?అని ఆయన పోలీసులను ప్రశ్నించారు.కేవలం ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ,ఇతర మండపాలకు అనుమతులు నిరాకరించడం సరికాదన్నారు.బొమ్మకల్ హనుమాన్ విగ్రహం చోరీ ఘటనను ఆయన ప్రస్తావిస్తూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.విగ్రహాన్ని దొంగిలించిన వ్యక్తులను పట్టుకోవాల్సిన పోలీసులు,అది ఎక్కడుందో వెతికి పట్టుకుని ప్రతిష్ఠించిన తనపై,బీఆర్ఎస్ శ్రేణులపైనే క్రిమినల్ కేసులు నమోదు చేయడం విడ్డూరమన్నారు.దేవుని విగ్రహాలను చోరీ కాకుండా కాపలా కాయాల్సిన దుస్థితి రావడం పోలీసుల అసమర్థతకు నిదర్శనం.అని ఆయన విమర్శించారు.రాజమర్యాదలా?తన క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణులు దాడి చేసినప్పుడు వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయకుండా,పైగా స్టేషన్‌కు పిలిపించి రాజమర్యాదలు చేసి పంపడం దేనికి సంకేతమని ఆయన పోలీసులను నిలదీశారు.కరీంనగర్‌లో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీస్ కమిషనర్ దేనని ఆయన గుర్తు చేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, కరీంనగర్ పోలీసు వ్యవస్థను గాడిన పెట్టాలని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని గంగుల డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు,కాలనీవాసులు పాల్గొన్నారు.



## అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ముదిగొండ మండలం జూలై 17 (వాయిస్ టుడే) : ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామంలో ఆగస్టు 2 నుంచి 18 వరకు నిర్వహించనున్న "అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర" పోస్టర్‌ను కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరై యాత్ర విజయవంతానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. బాణాపురం గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు మరికంటి రామలింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల అధ్యక్షుడు మొక్క నాగేశ్వరరావు గౌడ్, మండల కార్యదర్శి మరికంటి శ్రీనివాస్ గౌడ్ మరియు గౌడ సోదరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ డీడీఎం ఎస్.జయప్రకాష్‌కు ఉత్తమ అధికారి అవార్డు

**నాబార్డ్ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎంపిక**

కరీంనగర్, జూలై 17(వాయిస్ టుడే): హైదరాబాద్‌లోని నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన నాబార్డ్ 45వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో కరీంనగర్ జిల్లా అభివృద్ధి అధికారి ఎస్.జయప్రకాష్ ఉత్తమ అధికారిగా ఎంపికై అవార్డును అందుకున్నట్లు జన వికాస అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ తెలిపారు.సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించినట్లు పేర్కొన్నారు.గత మూడు సంవత్సరాలుగా కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో నాబార్డ్ ఆధ్వర్యంలో అమలైన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఎస్.జయప్రకాష్ కీలక పాత్ర పోషించారన్నారు.ముఖ్యంగా వాతావరణ అనుకూల వ్యవసాయ కార్యక్రమాలు,ప్రపంచ స్థాయి గిడ్డంగుల నిర్మాణం,ప్రధానమంత్రి కుసుమ్ పథకం కింద ఐదు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు నడిపించారన్నారు. అదేవిధంగా స్వశక్తి మహిళలకు సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ శిక్షణ,చేపల ఉత్పత్తిదారుల సంస్థలు,మానేరు గొర్రెల ఉత్పత్తిదారుల సంస్థ సూక్ష్మ వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సమ్మిళితం,స్వయం సహాయక సంఘాలకు క్రెడిట్ లింకేజీ,తేనెటీగల పెంపకం,తేనె మార్కెటింగ్,ప్యాకింగ్,బ్రాండింగ్ కార్యక్రమాలతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే చర్యలను సమర్థవంతంగా అమలు చేయడంలో విశేష కృషి చేశారని సంపత్ తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా రైతులు,మహిళాసంఘాలు, గ్రామీణ యువత ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు వారి జీవనోపాధి,జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేసిన సేవలను గుర్తిస్తూ నాబార్డ్ యాజమాన్యం ఎస్.జయప్రకాష్ ను ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారని పేర్కొన్నారు.డిడియం జయప్రకాష్ కు ఉత్తమ అధికారి అవార్డు రావడం పట్ల జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులు విద్యలో ఉన్నత స్థాయికి చేరాలి

**ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు**

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 17): దివ్యాంగ విద్యార్థులు విద్య తో పాటు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు కోరారు. శుక్రవారం దివ్యాంగ విద్యార్థులకు ఆయన ఉపకరణాలు పంపిణీ చేసారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు విద్యలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని అన్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు, సహాయక ఉపకరణాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. విద్యతోనే దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని పేర్కొన్నారు. దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, పడిసిరి శ్రీనివాస్, పిలక వెంకట రమణారెడ్డి, వార్డు సభ్యులు బొంత రమణ, ఇనుముల అశోక్, ఇర్పా అనసూయ, యూత్ నాయకులు ఎడారి ప్రదీప్, గాడి విజయ్, ఆకుల వెంకట్ పాల్గొన్నారు.



# హిందుత్వ నినాదాల బాధితుడు భరత్‌కు కొత్త ఆటో కొనిచ్చిన బండి సంజయ్

**ఆటోను స్వయంగా నడిపిన కేంద్ర మంత్రి**

**హిందుత్వ నినాదాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నందుకు గర్వంగా ఉందన్న బండి సంజయ్**



కరీంనగర్, జూలై 17(వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆటోవాలాగా మారారు.కరీంనగర్ లో తన ఇంటి నుండి స్వయంగా ఆటోను నడుపుకుంటూ బయలుదేరారు.కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు ప్యాసింజర్ సీట్లో కూర్చోగా,పక్కనే హిందుత్వ నినాదాలను ప్రచారం చేస్తున్న ఆటో డ్రైవర్ భరత్ ను పక్కన కూర్చోపెట్టుకుని జ్యోతి నగర్, మంకమ్మ తోట,గీతాభవన్ చౌరస్తా, ప్రతిమ చౌరస్తా,బస్టాండ్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్,బోయవాడ మీదుగా లక్ష్మీనగర్ దాకా ఆటో నడిపారు. వనపర్తి జిల్లాకు చెందిన చంచరి భరత్ కుమార్(24) తన ఆటో వెనుక కవర్ పై నీ మతాన్ని మార్చుకోవడం అంటే నీ తండ్రిని మార్చుకోవడం లాంటిది,ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరూ హిందువులే జై శ్రీరామ్ అని నినాదాన్ని రాయించుకున్నారు. ఈనెల 13న భరత్ ప్యాసింజర్ ను ఎక్కించుకుని మెహిదీపట్నం నుండి జీడిమెట్లకు వెళుతుండగా మజ్లిస్ పార్టీకి చెందిన నలుగురు యువకులు ఆటోను వెంబడించి ఆటో వెనుక ఏం రాసినవ్ రా ఏమనుకుంటున్నవ్ రా.ఆ స్లోగన్స్ తీసేస్తావా? లేదా?' అంటూ బండ బూతులు ఆటో కవర్ వెనుకనున్న నినాదాలను తీసి ఆటో కవర్ ను చించి వేశారు.కొద్దిసేపటి తరువాత అత్తాపూర్ ఎస్ఐ శ్రీనివాసులు ఫోన్ చేసి ఆటోమీద అట్లాంటి స్లోగన్స్ ఎట్లా రాస్తావ్? హైదరాబాద్ లో ఆటో తిరగాలని ఉందా? లేదా? వెంటనే స్టేషన్ కు రా. నీమీద కంప్లయింట్ వచ్చింది. రాకపోతే నీ ఆటోను సీజ్ చేస్తా అంటూ బెదిరించారు.దీంతో భరత్ స్థానిక బీజేపీ నేతలను వెంట బెట్టుకుని రెండ్రోజుల క్రితం కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి జరిగిన విషయాన్ని వివరించారు. ఫోటోలు, వీడియోలు చూపించారు.వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధపడొద్దు.నేను అండగా ఉంటా అని భరోసా ఇవ్వడమే కాకుండా హిందుత్వ సిద్దాంతాన్ని నమ్మి ప్రజల్లోకి తీసుకెళ్లుతున్నందుకు అభినందించారు.పాత ఆటో స్థానంలో కొత్త ఆటో ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట మేరకు భరత్ ను పిలిపించి కొత్త ఆటో ఇవ్వడంతోపాటు హిందుత్వ నినాదాలతోనున్న పాత ఆటోను స్వయంగా నడుపుకుంటూ దాదాపు 5 కి.మీలు వరకు వెళ్లారు.



## ఏజెన్సీలో రోగుల సేవలకు మరింత బలం

### భద్రాద్రి జిల్లాలో టీవీవీపీ ఆసుపత్రులకు స్టాఫ్ నర్సుల కేటాయింపు

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 17 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ (౧ఎవూ) పరిధిలోని అన్ని ఆసుపత్రులు గత కొన్ని సంవత్సరాలుగా స్టాఫ్ నర్సుల తీవ్ర కొరతను ఎదుర్కొంటున్నాయి. నర్సుల కొరత కారణంగా క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ అంకిత్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. మారుమూల, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి, ఇటీవలే ఇచ్చిన రెగ్యులర్ నర్సుల రిక్రూట్మెంట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీవీవీపీ ఆసుపత్రులకు మొత్తం 69 మంది స్టాఫ్ నర్సులను కేటాయించింది. ఈ నిర్ణయం జిల్లాలో ప్రభుత్వ వైద్య రంగానికి ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవడంతో పాటు, ఆసుపత్రుల్లో నర్సింగ్ సేవలను గణనీయంగా బలోపేతం చేయనుంది. ఈ అదనపు నర్సింగ్ సిబ్బందితో అత్యవసర, ఇన్‌పేషెంట్, ప్రసూతి, శస్త్రచికిత్స, ఐసీయూ తదితర సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి రానుండగా, ముఖ్యంగా వర్షాకాలంలో పెరుగుతున్న రోగుల అవసరాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆసుపత్రుల పరిపాలనకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగించనుంది. ఈ సందర్భంగా జిల్లాలోని ఏడు టీవీవీపీ ఆసుపత్రుల నర్సింగ్ సూపరింటెండెంట్లు డీసీహెచ్ఎస్. డాక్టర్ జి. రవి బాబు తో కలిసి జిల్లా కలెక్టర్ అంకిత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.నర్సింగ్ సిబ్బంది కొరత పరిష్కారానికి చూపిన ప్రత్యేక చొరవ, నిరంతర సహకారం, అలాగే సకాలంలో తీసుకున్న చర్యలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిపాదనకు సానుకూల స్పందన తెలిపి జిల్లాకు 69 మంది స్టాఫ్ నర్సులను కేటాయించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ కి, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చోంగ్తు కి, వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నర్సింగ్ సిబ్బంది బలోపేతం కావడం ద్వారా జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవల నాణ్యత మరింత మెరుగుపడి, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, సత్వర, సమర్థవంతమైన వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో జిల్లా కలెక్టర్ అందిస్తున్న నాయకత్వం, సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రతినిధి డా. వీరబాబు, నర్సింగ్ సూపరింటెండెంట్లు ఫ్లోరెన్స్ పద్మ, భారతి, రేవతి, జయ, ఝాన్సీ, ఆశా వర్ధిని, శారద, సీత, రాధాకుమారి పాల్గొన్నారు.

## నేత్రదానం.. ఇద్దరి జీవితాల్లో వెలుగుల నింపు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-17 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం ఐత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన న్యాతరి సంపత్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద సమయంలో కూడా మానవత్వాన్ని చాటుతూ ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు.కుటుంబ సభ్యుల సమ్మతితో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాతరి సంపత్ నేత్రాలను సేకరించి, వాటిని ఎల్వీ ప్రసాద్ నేత్ర ఆసుపత్రికి దానం చేశారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు వెలుగునిచ్చే అవకాశం లభించనుంది.ఈ కార్యక్రమంలో ఐత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ భూమేష్ కుమార్, సంపత్ మామయ్య మాంకాళి అంజయ్య, పెద్దనాన్న లస్మయ్య, అలాగే ఆయన సోదరులు కీలకంగా సహకరించి నేత్రదానం విజయవంతం అయ్యేలా కృషి చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని అభినందిస్తూ, తీవ్ర విషాద సమయంలో కూడా సమాజానికి ఆదర్శంగా నిలిచిన వారి సేవాభావాన్ని కొనియాడారు. నేత్రదానం వంటి మహోన్నత సేవ ద్వారా సంపత్ మరణానంతరం కూడా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారని పలువురు పేర్కొన్నారు..

## పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి..

### ముగ్గురు అరెస్ట్, నగదు వాహనాలు స్వాధీనం

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూలై-17 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం కొదురురుపాక గ్రామ శివారులోని శ్మశానవాటిక సమీపంలోని హుస్సేన్ మియా వాగు ఒడ్డున నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సుల్తానాబాద్ పోలీసులు శుక్రవారం దాడి నిర్వహించి ముగ్గురు జూదరులను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని దాడి చేపట్టారు. దాడి సమయంలో బండి శేఖర్ దేవునిపల్లి ఇరవై ఆరు సంవత్సరాలు , బండి సంపత్ ముప్పై ఆరు సంవత్సరాలు దేవునిపల్లి, పర్ష సంతోష్ ముప్పై ఐదు సంవత్సరాలు పెద్దకల్వల మరో నలుగురితో కలిసి మూడు ముక్కలాట టీన్ పట్టి ఆడుతూ నగదుతో జూదం నిర్వహిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఉప్పు రాజేశం, దుద్దుల రవీందర్ రెడ్డి, సంపంగి సది, శ్రీనివాస్ అనే నలుగురు పోలీసులు వస్తున్నట్లు గమనించి అక్కడి నుంచి పరారయ్యారు.నిందితుల వద్ద నుంచి రెండు వేల రూపాయలు నగదు, యాభై రెండు పేక ముక్కలు, మూడు మొబైల్ ఫోన్లు, నాలుగు మోటార్ సైకిళ్లను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి మొత్తం ఏడుగురిపై తెలంగాణ గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు సుల్తానాబాద్ పోలీసులు వెల్లడించారు..

# ఎరువుల దిగుమతి భారం రైతాంగంపై మోపడం తగదు

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట: ఎరువుల ఎగుమతి భారం రైతాంగం పై మోపటం తగదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగినతెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పెరుగుతున్న సాగు ఖర్చులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఎరువుల దిగుమతి రవాణా ఖర్చును రైతులపై మోపడం అత్యంత అన్యాయమని అన్నారు. గతంలో ఈ ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించేదని, ఇప్పుడు ఒక్కో ఎరువుల బస్తాపై రూ.30 చొప్పున అదనపు భారం విధించడం రైతాంగంపై మరింత ఆర్థిక ఒత్తిడిని పెంచుతుందని విమర్శించారు.

వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని కోరారు. మార్కెట్‌లో కల్తీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ అత్యంత అవసరమని, ఎలాంటి కోతలు లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న విద్యుత్ సంస్కరణలు రైతాంగ ప్రయోజనాలకు విరుద్ధమని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నందున ప్రభుత్వం వెంటనే కరువు పరిస్థితులను అంచనా వేసి, అవసరమైన సహాయక చర్యలు ప్రారంభించాలని కోరారు. పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి, నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని, సాగు కొనసాగించేందుకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ సహాయాన్ని అందించాలని అన్నారు.

రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి పునాది అని పేర్కొన్న మల్లు నాగార్జున రెడ్డికేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతులపై అదనపు భారాలు మోపే నిర్ణయాలను విరమించి, సాగును లాభసాటిగా మార్చే విధానాలను అమలు చేయాలని ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ కో లిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొప్పుల రజిత, దేవరం వెంకటరెడ్డి, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.



## నాబార్డ్ రాష్ట్ర స్థాయి అవార్డుల్లో హనుమకొండ, ములుగు జిల్లాల సత్తా..

**హైదరాబాద్‌లో ఘనంగా 45వ నాబార్డ్ వ్యవస్థాపక దినోత్సవం**

**వ్యవసాయ--గ్రామీణాభివృద్ధిలో ఆరు విభాగాల్లో ఉత్తమ అవార్డుల కైవసం**

**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం**

హనుమకొండ, జూలై 18 (వాయిస్ టుడే): 2025--26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో విశిష్ట ప్రతిభ కనబరిచిన హనుమకొండ, ములుగు జిల్లాలు నాబార్డ్ రాష్ట్ర స్థాయి అవార్డుల్లో ఆరు విభాగాల్లో ఉత్తమ పురస్కారాలను అందుకున్నాయి. 45వ నాబార్డ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ చేతుల మీదుగా ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం విభాగంలో హనుమకొండ జిల్లా నందనం పరస్పర సహాయక సహకార సంఘం అవార్డు దక్కించుకుంది. రైతులకు రుణాల పంపిణీ, డ్రోన్ల వినియోగం ప్రోత్సాహం, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతలను పరిచయం చేయడంలో చేసిన కృషికి ఈ గుర్తింపు లభించింది. ఉత్తమ గిరిజనాభివృద్ధి పథకం విభాగంలో ములుగు జిల్లా తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల్లో వెయ్యి ఎకరాల్లో మామిడి తోటల అభివృద్ధి, గిరిజనులకు జీవనోపాధి కల్పించిన వనసమాఖ్య కార్యక్రమానికి అవార్డు లభించింది. ఉత్తమ రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీఓ) గా హనుమకొండ జిల్లా ఎర్రబెల్లి మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎంపికైంది. 500 మంది మహిళా రైతులతో ఏర్పాటైన ఈ సంఘం ద్వారా ఎరువుల వ్యాపారం, కూరగాయల సాగు, పుట్టగొడుగుల పెంపకం, ఆయిల్ పామ్, ఉద్యానవనాల అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసినందుకు ఈ గుర్తింపు దక్కింది.

ఉత్తమ ఛానల్ పార్ట్‌నర్ అవార్డును కార్నెల్ సద్గురు ఫౌండేషన్ అందుకుంది. హనుమకొండ జిల్లాలో 10 డ్రోన్ల వినియోగం, 20 మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ అందించి వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించింది. ఉత్తమ వీడియో విభాగంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సమగ్ర గిరిజనాభివృద్ధి పథకంలో భాగంగా "మా తోట" కార్యక్రమం కింద 150 ఎకరాల్లో అంతర పంటగా పుచ్చకాయ సాగును గిరిజన రైతులతో విజయవంతంగా అమలు చేసిన ప్రాజెక్టు అవార్డు అందుకుంది. ఉత్తమ జిల్లా అభివృద్ధి మేనేజర్ (డీడీఎం)గా నాబార్డ్ హనుమకొండ--ములుగు జిల్లా డీడీఎం లింగంపల్లి చంద్రశేఖర్ ఎంపికయ్యారు. సహకార బ్యాంకుల బలోపేతం, రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధి, 3,500 మంది రైతులతో వరి తడి--పొడి పద్ధతుల అమలు, 1,500 గిరిజన కుటుంబాలకు సమగ్ర గిరిజనాభివృద్ధి పథకం ద్వారా చేయూత, వ్యవసాయ రంగంలో వినూత్న కార్యక్రమాల అమలులో ఆయన చేసిన సేవలకు ఈ అవార్డు లభించింది. ఈ అవార్డులు హనుమకొండ, ములుగు జిల్లాలు వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగాల్లో సాధిస్తున్న పురోగతికి నిదర్శనంగా నిలిచాయని అధికారులు పేర్కొన్నారు.




## ఎస్ఐఆర్ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలి

**బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలి**

**ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయడంలో ప్రజలకు సహకరించాలి**

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

హనుమకొండ, జూలై 17 (వాయిస్ టుడే): తెలంగాణ ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ బీఎల్ఏలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 58, 59, 60 డివిజన్ల బీఆర్ఎస్ బీఎల్ఏలతో శ్రీనగర్ కాలనీలోని పాపులర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో పార్టీ నియమించిన బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని అభినందించిన దాస్యం వినయ్ భాస్కర్ ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓటర్లకు సహాయం అందించాలని సూచించారు. ఫారాలు తీసుకున్న ఓటర్లు వాటిని పూర్తి చేసి సంబంధిత బీఎల్వోలకు తిరిగి అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

రెండు చోట్ల ఓటు ఉన్నవారు, మరణించిన ఓటర్ల వివరాలను బీఎల్వోలకు తెలియజేయడం ద్వారా తప్పులు, అవకతవకలు లేని ఓటర్ల జాబితా తయారీలో సహకరించాలని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బీఎల్ఏలు ఎప్పుడూ ఓటర్లకు అందుబాటులో ఉండాలని, డివిజన్ వారీగా పార్టీ ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో కూడా ప్రత్యేక ఎస్ఐఆర్ హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో 58, 59, 60 డివిజన్ల ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

వాయిస్

హైదరాబాద్
శనివారం 18 జూలై 2026



## రైల్వే ఉన్నతాధికారులతో కలిసిన వరంగల్ ఎంపీ

**సికింద్రాబాద్ రైల్ నిలయంలో రైల్వే జీఎం, డీఆర్ఎంలతో భేటీ**

**కాజీపేట బస్టాండ్‌కు భూకేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలని వినతి**

కాజీపేట, జులై 18(వాయిస్ టుడే): కాజీపేటలో ప్రతిపాదిత నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన రైల్వే భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) డా. ఆర్. గోపాలకృష్ణన్‌లను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం భూ మార్పిడి అంశంపై వారితో ఎంపీ విస్తృతంగా చర్చించారు. కాజీపేట జంక్షన్ పరిధిలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన విలువ ప్రాతిపదికన మార్పిడి చేయాలని రైల్వే శాఖ 2025 జూన్ 4న ప్రతిపాదించినప్పటికీ ఏడాదికిపైగా గడిచినా ప్రక్రియ ముందుకు సాగలేదని ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు. భూ మార్పిడి కోసం వరంగల్--హనుమకొండ ప్రాంతంలో అనువైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. భూ మార్పిడి ప్రక్రియను పూర్తి చేసేందుకు రైల్వే, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించి, అవసరమైన చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భూ మార్పిడి ప్రక్రియలో జాప్యం కారణంగా కొత్త బస్టాండ్ నిర్మాణం ఆలస్యమవుతోందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని త్వరితగతిన సంయుక్త స్థల పరిశీలన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కొత్త కాజీపేట బస్టాండ్ నిర్మాణం పూర్తయితే వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రై-సిటీ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ పేర్కొన్నారు. రైల్వే స్టేషన్, జాతీయ రహదారులకు సమీపంలో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుతో ప్రయాణికుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, బస్సుల రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ రద్దీ తగ్గింపు, ప్రజా రవాణా అనుసంధానం మెరుగుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో RO ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులకు నిధులు మంజూరు చేస్తా..**

**పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

కాజీపేట, జులై 18(వాయిస్ టుడే): వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట 63వ డివిజన్ పరిధిలో ప్రభుత్వ బాల బాలికల పాఠశాలలో మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్ తన సతీమణి కనకతార వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ తాగునీటి ప్లాంట్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు కావాల్సిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇస్తూ సంబంధిత అధికారులు వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన, విద్యా ప్రమాణాలు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

హనుమకొండ, జులై 17(వాయిస్ టుడే): వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు, అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రజాప్రతినిధులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు భరోసా కల్పించేందుకు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.

# కాకతీయ యూనివర్సిటీని రాజకీయ వేదికగా మార్చొద్దు..

**విద్యార్థులను రెచ్చగొట్టి అభివృద్ధిని అడ్డుకోవడం దురదృష్టకరం**
**మామునూరు విమానాశ్రయంపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదు**
**పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**జాయింట్ డైరెక్టర్ పుల్ల శ్రీనివాస్, హెచ్‌వోడీ పెద్దమల్ల శ్రీనివాస్‌లకు అభినందనలు**



హనుమకొండ, జూలై 17 (వాయిస్ టుడే): కాకతీయ యూనివర్సిటీని రాజకీయాలకు వేదికగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు విద్యార్థులను రెచ్చగొట్టి యూనివర్సిటీ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో పర్యటించిన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ యూనివర్సిటీ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యూనివర్సిటీ అభివృద్ధి దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.

**ఇంటిగ్రేటెడ్ స్కూల్ వ్యతిరేకించడం రాజకీయ ఉద్దేశమే..**

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటును కొందరు కావాలనే వివాదాస్పదం చేస్తున్నారని ఆరోపించిన ఎమ్మెల్యే యూనివర్సిటీ భూములను గతంలో సబ్‌స్టేషన్, బ్యాంకు, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ అవసరాలకు కేటాయించినప్పుడు అభ్యంతరం వ్యక్తం చేయని విద్యార్థి సంఘాలు ఇప్పుడు మాత్రమే వ్యతిరేకించడం రాజకీయ ఉద్దేశాలతోనేనని విమర్శించారు. యూనివర్సిటీ అభివృద్ధిని అడ్డుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన ఎమ్మెల్యే, అవసరమైతే ప్రజల తరపున తానే పోరాటం చేస్తానని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ తరహాలో కాకతీయ యూనివర్సిటీకి కూడా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు.

యూనివర్సిటీలో మెస్ అక్రమాలు, పెండింగ్ సమస్యలు, నిధుల వినియోగంలో జాప్యం వంటి అసలు సమస్యలపై దృష్టి పెట్టకుండా అభివృద్ధి పనులను అడ్డుకోవడం బాధాకరమన్నారు. వైస్ ఛాన్సలర్ నిర్లక్ష్యం వల్ల పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యమవుతున్నాయని, బోధన, బోధనేతర సిబ్బంది రెగ్యులరైజేషన్ వంటి అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ అనుబంధ విద్యార్థి సంఘాలు రాజకీయ అజెండాతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించిన ఎమ్మెల్యే విద్యార్థుల అసలు సమస్యలను పక్కనబెట్టి అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల కాకతీయ యూనివర్సిటీలో జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పుల్ల శ్రీనివాస్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్‌గా నియమితులైన పెద్దమల్ల శ్రీనివాస్ లను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మామునూరు విమానాశ్రయ అంశంపై స్పందిస్తూ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి విమానాశ్రయ ఏర్పాటుకు స్పష్టమైన పురోగతి సాధించిందని తెలిపారు. ఈ విషయంలో బీఆర్ఎస్‌కు విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.



## వైద్య సేవలతో ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలి

**టీబీ బాధితుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవలపై ఆరా..**

**అంగన్‌వాడీ చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

హనుమకొండ, జూలై 17(వాయిస్ టుడే): ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోచమ్మకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రెవెన్యూ కాలనీ, పోచమ్మకుంట అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజువారీగా వచ్చే రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలు, రోగుల నమోదు ప్రక్రియ, ప్రాథమిక పరీక్షలు, కంప్యూటరైజ్డ్ రికార్డులను వైద్యాధికారి డాక్టర్ ఎన్. దీప్తిని అడిగి తెలుసుకున్నారు. రోగుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

అనంతరం క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తుల వివరాలు, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల పంపిణీ, నెలవారీ పర్యవేక్షణ, వాటి డిజిటల్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. టీబీ రోగులకు నిరంతర వైద్య సేవలు అందించి, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి అవసరమైన అన్ని ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కాలనీలోని టీబీ బాధితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

**అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

అనంతరం రెవెన్యూ కాలనీ, పోచమ్మకుంట అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పోషకాహారం అందించాలని, కేంద్రాల్లో పరిశుభ్రత, హాజరు, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. మదన్ మోహన్ రావు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షాదిఖానా స్థలం తిరిగి కేటాయించాలని మైనార్టీల ధర్నా

**నుమాయిస్ మసీదు ఎదుట బైఠాయింపు.. నిరసనకారుల అరెస్ట్**

**మైనార్టీల సోదరులను వెంటనే విడుదల చేయాలి**

**మైనార్టీల హక్కు కోసం పోరాటం కొనసాగుతుంది**

**స్పష్టంచేసిన ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**




హనుమకొండ, జూలై 18 (వాయిస్ టుడే): గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల కోసం షాదిఖానా నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని తిరిగి మైనార్టీలకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలో మైనార్టీ నాయకులు, ప్రజలు శనివారం ఆందోళన చేపట్టారు. నుమాయిస్ మసీదు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మైనార్టీలకు గతంలో కేటాయించిన స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవడాన్ని నిరసిస్తూ పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని నిరసనకారులను అదుపులోకి తీసుకుని హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా మైనార్టీ నాయకులు తమ నిరసనను కొనసాగించారు. మైనార్టీల అరెస్ట్‌పై మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ ఏసీపీతో ఫోన్‌లో మాట్లాడి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులు హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని మైనార్టీలకు న్యాయపరమైన సహాయం అందించారు. అనంతరం పోలీసులు నిరసనకారులను విడుదల చేశారు. విడుదలైన అనంతరం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ తమకు న్యాయబద్ధంగా కేటాయించిన షాదిఖానా స్థలాన్ని తిరిగి అప్పగించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, సయ్యద్ మసూద్, జుబేర్, మహమూద్, ఫెరోజ్, ఖలీల్, అబ్బు, తౌసిఫ్, మోయిన్, ఇస్మాయిల్, అష్రఫ్, బీఆర్ఎస్ లీగల్ సెల్ బాధ్యులు వినోద్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథం ఆశయ సాధనకై ఉద్యమిద్దాం..

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్**

తొర్రూరు, జులై 17 వాయిస్ టుడే : పెరుమాండ్ల జగన్నాథం ఆశయ సాధనకు యువత పాటుపడాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. శుక్రవారం గుర్తూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథం 45వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అధ్యక్షతన సభ జరిగింది. ముందుగా గ్రామ సీనియర్ నాయకులు ఉమ్మగాని యాకయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో జగన్నాథం ను ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట తాలూకా లో సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాతలలో జగన్నాథంది ప్రముఖ పాత్రని వారు కొనియాడారు. ఆ రోజుల్లోనే జీతగాండ్లకు జీతాలు పెరగాలని, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి జీతాలు పెంచిన ఘనత జగన్నాథందని వారు అన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం, అప్పుడున్న కలెక్టర్ కాకి మాధవరావు తో మాట్లాడి కలిగిత కార్మికులకు సొసైటీలు ఏర్పాటు చేయించి, వారికి




రుణాలు వచ్చేలా, తాటి చెట్టు పై హక్కు కలిగిన పోరాటం చేసి సాధించిన నాయకుడు జగన్నాథం అనివారన్నారు. నిత్యం పేదల కోసం పరితపించే వ్యక్తిత్వం జగన్నాథం ఉందని ఇది ఓరవలేని కాంగ్రెస్, రాడికల్ గుండాలు జగన్నాథం గారిని హత్య చేశారని, జగన్నాథం మరణం ఈ ప్రాంతంలో వాపక్ష ఉద్యమానికి తీరని లోటు అని వారు ఈసందర్భంగా అన్నారు. జగన్నాథం మరణించి 45 సంవత్సరాలైనా కూడా వారు పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేమని వారి ఆశయ సాధన కోసం ఎల్లవేళల కృషి చేస్తామని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదోడిని మరింత పేదోడిని చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి తప్ప, పేదోడికి కష్టాలు తీర్చే ప్రభుత్వాలు కాదని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, పెట్టుబడిదారుల వైపు కాకుండా, పేదల పక్షం ఆలోచించి, ప్రభుత్వ నిర్ణయాలు చేయాలని, ప్రభుత్వ నిర్ణయాలలో మార్పులు మారకకపోతే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జగన్నాథం కన్న కలల కోసం ప్రజలందరూ ఎదురు తిరగాల్సిన అవసరం ఉందని వారి సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీను, డోనకా దుర్గయ్య బోర స్వామి, బొల్లం మమత, వెంకట్ రెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, శంకర్, కౌసర్ల లక్ష్మయ్య, కోటగిరి సంతోష్, కొండ రాము, తిమిడి రవి, రాధా, భాగ్య, సమీనా, శ్రీలత, వరలక్ష్మి, చెన్నమ్మ, వారి కుటుంబ సభ్యులు పెరుమాండ్ల మధుబాబు, సరోజన, లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**